కంచి పరమాచార్య

శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీస్వామి

అమృతవాణి

6

# సాక్షి పరమాత్మ

అనువక్త

దేవరకొండ శేషగిరిరావు

ఎమెస్కో

# విషయ సూచిక


| | |
|---|---|
| సాక్షి పరమాత్మ | **7-25** |
| దైవత్వం - దేవతలు | **26-57** |
| సదాశివం | **58-83** |
| మతం | **84-99** |
| వైదిక మతం | **100-151** |
| దేశికుడు | **152-170** |
| **Acharya' Call** నుండి | **171-190** |

# సాక్షి పరమాత్మ

## పరమాత్మ - సాక్షి

ఎవరైనా మాట్లాడుతూ తాను చెప్పేది నిజమని చెప్పడానికి నేనిది భగవత్ సాక్షిగా చెబుతున్నానని అంటారు. అన్నిటికీ భగవానుడే సాక్షిగా ఉంటాడని నమ్ముతాం.

కాని వేదాంత శాస్త్రంలో ఆత్మ, నిష్క్రియమైనా అందులోనే పరమాత్మ సాక్షిగా ఉంటాడని ఉంది. ఇట్లా సాక్షిగా ఉండడం, అందరూ అనుకునే సాక్షి మాదిరిగా కాదు. అసలాత్మ కంటె భిన్నమైనది లేదు కనుక తనంతట తనకంటె భిన్నమైన దానిని చూడడమంటూ ఉండదు.

అయినా దీనిని సాక్షియని ఎందుకన్నారు? కారణమేమంటే సాక్షియనేవాడు ఏ పనీ చేయడు. తాను ప్రత్యక్షంగా దేనిలోనూ కలగజేసుకోడు. సాక్షి వున్నచోట జరిగేది జరుగుతూ ఉంటుంది. దేనిలోనూ కలుగజేసుకోకుండా దేని ఫలమూ తనపై ప్రభావం చూపకుండా ఉంటుంది. ఆత్మ, అన్నిచోట్ల ఉండుటచే దాని సమక్షంలోనే అన్ని క్రియా కలాపములు జరుగుతూ ఉంటాయి. అయినా అందు భాగస్వామి కాడు. ఆ సందర్భంలో ఆత్మ సాక్షియనే వ్యవహారం ఏర్పడింది.

ఒక వ్యక్తిని సాక్షియనినపుడు, ఆత్మను సాక్షియనినపుడు, రెండు ప్రధానమైన భేదాలున్నాయి.

మొదటిది – లోకంలో సాక్షిగా ఉన్నవాడు చూస్తున్నట్లుగా, ఆత్మ చూస్తూ ఉండదు. అసలాత్మ నిష్క్రియం. అసలు చూడడం కూడా ఒక పని కదా! మామూలు సాక్షికి రెండు లక్షణాలుంటాయి. ఏదైనా వ్యవహారంలో అతడు చూస్తూనే ఉంటాడు కాని అందు పాల్గొనడు. కలుగజేసుకోకుండా కేవలం సాక్షిగా ఉంటాడనేది ఆత్మకే చెందుతుంది. అసలాత్మ, సాక్షిగానూ ఉండదు.